# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

- జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్
- బీజేపీ సీనియర్ నాయకుడు, 24వ వార్డు కౌన్సిలర్ గుర్రం రాము పార్టీలో చేరిక



బీజేపీ కౌన్సిలర్ రాముకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 15: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం అని, అభివృద్ధి చూసి ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతునట్లు జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. బీజేపీ సీనియర్ నాయకుడు, 24వ వార్డు కౌన్సిలర్ గుర్రం రాము బుధవారం బీఆర్ఎస్‌లో చేరగా సంజయ్‌కుమార్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించా రు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌లో చేరిన కౌన్సిలర్ రాము మాట్లాడుతూ, బోగ శ్రావణికి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ప్రాధాన్యత ఇచ్చి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా అవకాశం ఇచ్చారని, ఆమె ఆ పదవిని అడ్డంపెట్టుకుకుని ము న్సిపల్‌లో అన్ని విభాగాల్లో అత్యంత అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. శ్రావణి చేసిన అవినీతిపై విచారణ జరుపాలని బీజేపీ ఆధ్వర్యంలో అప్పుడు ధర్నాలు సైతం చేశామని, అవినీతి బాగోతం బయటపడుతుందని శ్రావణి తన పదవికి రాజీనామా చేసి సంజయ్‌కుమార్‌పై లేనిపోనివి కల్పించి ఆరోపణలు చేసి బీజేపీలో చేరిందని మండిపడ్డారు. ప్రస్తుతం బీజేపీ అభ్యర్థిగా బరిలో ఉన్న శ్రావణి ఒంటెద్దు పోకడలు, అవినీతిపరురాలితో కలిసి పనిచేయలేక, ఆత్మాభిమానం చంపుకొని బీజేపీలో ఉండలేకపోయానని తెలిపారు. అదే విధంగా కౌన్సిలర్‌గా గెలిచినప్పటి నుంచి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పార్టీలకతీతంగా 24వ వార్డుకు అన్ని విధాలా అండగా నిలిచారని, ప్రతిపక్షంలో ఉన్నా అడిగిన వెంటనే నిధులు ఇచ్చేవారని చెప్పారు. జగిత్యాల పట్టణం, నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి పనులు చూసి బీఆర్ఎస్‌లో చేరానన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణాధ్యక్షుడు గట్టు సతీశ్, నాయకులు దావ సురేశ్, ఆనందరావు, చందా పృథ్వీ, ఆరుముల్ల పవన్, క్యాదాసు నాగయ్య, ఒద్ది రామ్మోహన్‌రావు, తొలి ప్రేమ శ్రీనివాస్, గిరి, శరత్‌రావు, వంశీతోపాటు తదితరులు పాల్గొన్నారు.



నాగలి, వరి గొలుసును ఎమ్మెల్యేకు అందజేస్తున్న కౌన్సిలర్లు

## రూ.వెయ్యి కోట్లతో అభివృద్ధి చేశాం

### బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 15: జగిత్యాల పట్టణాన్ని రూ. 1000 కోట్లతో అభివృద్ధి చేశానని, మరోసారి అవకాశం ఇస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి పట్టణాన్ని సుందరంగా తీర్చి దిద్దుతానని జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని 14, 15, 16 వార్డుల ప్రజలతో హనుమాన్ వాడలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ వాళ్లు మూడు గంటల కరెంట్ ఇస్తామని అంటున్నారని, వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ సరిపోతుందా అని ఒక్కసారి అలోచించి ఓటు వేయాలన్నారు. గడిచిన ఐదు సంవత్సరాలుగా అందరికీ అందుబాటులో ఉంటూ జగిత్యాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, మరోసారి అవకాశం ఇస్తే పట్టణంలో డ్రైనేజీ సమస్యను పూర్తిగా పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్లు తోట మల్లికార్జున్, కూతురు పద్మ, కూతురు రాజేశ్, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## సంజయ్ సమక్షంలో చేరికలు

### నాగునూర్‌లో ఆసరా పింఛన్ నుంచి వృద్ధురాలి సాయం

సారంగాపూర్, నవంబర్ 15: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరగా బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బుధవారం లచ్చక్కపేట గ్రామానికి చెందిన పద్మశాలీ యువజన సంఘం అధ్యక్షుడు దాసరి ప్రదీప్ బీజేపీ నుంచి, గ్రామానికి చెందిన రైతులు, 20 మంది యువత బీఆర్ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే నాగునూర్ గ్రామానికి చెందిన అరికిళ్ల దుబ్బమ్మ తన ఆసరా పెన్షన్ డబ్బుల నుంచి ఎన్నికల ఖర్చుకు రూ.వెయ్యి ఎమ్మెల్యేకు విరాళంగా అందజేశారు. గ్రామ ముదిరాజ్ సంఘ నాయకులు ఎమ్మెల్యేను కలిసి సీతాఫలాల బుట్టను అందజేశారు. గంగపుత్రులు వలతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



రాయికల్ : ఇటిక్యాలలో బీడీ కార్మికులను ఓటు అభ్యర్థిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ ఎమ్మెల్యే సతీమణి

## ఆలోచించి ఓటు వేయండి

### జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత

రాయికల్, నవంబర్ 15: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పాలన కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని, ప్రజలు ఎన్నికల సమయంలో ఆలోచించి అభివృద్ధి చేసే పార్టీని గెలిపించాలని జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత అన్నారు. ఇటిక్యాల గ్రామంలో జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్‌కు మద్దతుగా ఎమ్మెల్యే సతీమణి రాధికతో కలిసి జడ్పీ చైర్‌పర్సన్ బుధవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ సంజయ్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ లావణ్య వేణు, పార్టీ మండలాధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్, జడ్పీటీసీ అశ్విని, పార్టీ గ్రామ అధ్యక్షుడు స్వామి రెడ్డి, ఉప సర్పంచ్ చంద్రశేఖర్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు రాజేందర్, నారాయణ గౌడ్, సాయ గౌడ్, మర్రిపెల్లి శ్రీనివాస్ గౌడ్, నాయిని శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్, లత, లక్ష్మి, నాయకులు రఘునాథ్, రవి, వేణు, లక్ష్మణ్, కొండయ్య, చంద్రశేఖర్, లక్ష్మీరాజం, కనకయ్య, లక్ష్మణ్, శ్రీనివాస్, రుక్కుభాయ్, యూత్ అధ్యక్షుడు శేఖర్, వార్డు సభ్యులు, యువకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

### తండ్రికి మద్దతుగా కూతురి ప్రచారం

జగిత్యాల అర్బన్, నవంబర్ 15: తన తండ్రిని రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ కూతురు హార్థిక జగిత్యాల పట్టణంలో బుధవారం ప్రచారం నిర్వహించారు. 28వ వార్డులో ఇంటింటికీ తిరుగుతూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పద్మ–పవన్, వార్డుకు చెందిన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జగిత్యాల అర్బన్: కారు గుర్తుకు ఓటువేయాలని ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కూతురు హార్థిక

## అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతోనే ఎన్నికల నిర్వహణ

### జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

జగిత్యాల, నవంబర్ 15: జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా జిల్లా ఎన్నికల అధికారితో, ఇతర శాఖల సమన్వయంతో కలిసి పని చేస్తున్నామని జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ అన్నారు. ప్రతి పౌరుడు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణం కల్పిస్తున్నామని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం పోలింగ్ కేంద్రాలు 927, సాధారణ పోలింగ్ స్టేషన్లు 676, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 251 ఉన్నాయని వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు 3351 వ్యక్తులను బైండోవర్ చేశామని, గతంలో ఎలక్ట్రోరల్ నేరాలకు పాల్పడ్డ వారిని, అందులో సహకరించిన వారిని బైండోవర్ చేశామని, రౌడీ షీట్ కలిగిన వారిని కూడా ముందస్తుగా బైండోవర్ చేశామన్నారు. కాగా ఇప్పటివరకు రూ.2,35,61,331కోట్ల నగదు, 5230 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ఇతర సామగ్రి 3962 సుమారుగా అంచన విలువ రూ. 1,41,49,846 అన్నారు. సీజ్ చేసిన నగదు, లిక్కర్, గోల్డ్, ఇతర వస్తువుల విలువ మొత్తం రూ. 4,17,36,140 ఉంటుందని చెప్పారు. అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో జిల్లా సరిహద్దుల్లో ఉన్న 9 చెక్‌పోస్టుల్లో 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండేలా ప్రణాళికతో ఏర్పాటు చేశామన్నారు. ఏదైనా వాట్సాప్ గ్రూపులల్లో లేదా ఇతర సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తే గ్రూప్ అడ్మిన్లు బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు పోలీసులకు సహకరిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశించిన నియమావళి పాటిస్తూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ కోరారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100కు లేదా సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## జగిత్యాల బరిలో 15 మంది

### విత్‌డ్రా చేసుకున్న నలుగురు అభ్యర్థులు

జగిత్యాల, నవంబర్ 15: రాబోయే శాసన సభ ఎన్నికల్లో జగిత్యాల నియోజకవర్గం నుంచి 15 మంది పోటీలో ఉన్నారు. 21 మంది నామినేషన్లు దాఖలు చేయగా, రెండు నామినేషన్లను అధికారులు రిజెక్టు చేయగా, నలుగురు అభ్యర్థులు విత్‌డ్రా చేసుకున్నారు. పోటీలో బీఆర్ఎస్ నుంచి మాకునూరి డాక్టర్ సంజయ్ కుమార్, కాంగ్రెస్ నుంచి జీవన్ రెడ్డి, బహుజన సమాజ్ పార్టీ నుంచి బల్కం మల్లేశ్ యాదవ్, బీజేపీ నుంచి బోగ శ్రావణి తదితరులు పోటీలో ఉన్నారు.

## ప్రణాళికా ప్రకారం బోధన చేయాలి

### రాష్ట్ర అబ్జర్వర్ ఉషారాణి .. కాంప్లెక్స్ మీటింగ్ సందర్శన

జగిత్యాల టౌన్, నవంబర్ 15: విద్యార్థుల అభ్యసనా ఫలితాలు మెరుగుపడాలంటే ఉపాధ్యాయులు ప్రణాళికా ప్రకారం బోధన చేయాలని రాష్ట్ర అబ్జర్వర్ ఉషారాణి అన్నారు. బుధవారం జగిత్యాల రూరల్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్‌ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఉపాధ్యాయులు బోధనాభ్యాసన సామగ్రి వినియోగం తప్పనిసరిగా వాడాలన్నారు. ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులను బేస్‌లైన్ పరీక్ష ఆధారంగా స్థాయి నిర్ధారణ చేసుకొని దానికి అనుగుణంగా బోధన జరపాలన్నారు. తప్పనిసరిగా ఉన్నతికి సంబంధించిన మార్గదర్శకాలను పాటించాలని, విద్యార్థుల హాజరు శాతం పెంచాలని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ కొక్కుల రాజేశ్, మండల నోడల్ అధికారి మురళీమోహనాచారి, జిల్లా రిసోర్స్‌పర్సన్ ఆడెపు రాజశేఖర్, జగిత్యాల రూరల్, అర్బన్, బుగ్గారం మండలానికి చెందిన ఆంగ్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల స్పెషల్ డ్రైవ్

జగిత్యాల రూరల్, నవంబర్ 15: తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్‌లో అడ్మిషన్లకు ప్రభుత్వం స్పెషల్ అడ్మిషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నదని ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ నాగేశ్వర్ రావు, జిల్లా ఏఐ కో ఆర్డినేటర్ శ్యామ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు నవంబర్ 30వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. వివరాలకు 9849266786 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

సారంగాపూర్, నవంబర్ 15: బీర్‌పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రంగసాగర్, తుంగూ ర్, కండ్లపల్లి, చర్లపల్లి, మోతీనగర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం జిల్లా సహకార సంఘ అధికారి మాదాసు సత్యానారాయణ ప్రారంభించారు. కార్యక్రమంలో అడాప్షన్ అధికారి స్వప్న, కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ హరిప్రసాద్, సీఈవో తిరుపతి, రైతులు, సెంటర్ల ఇన్‌చార్జీలు తదితరులు పాల్గొన్నారు.